# తల్లి మనసు

## యం. ఆర్. శేషాద్రి

సుశీల మొట్టమొదటి కాన్పుకు పుట్టింటికి వచ్చింది.

అప్పటికంటె ఇప్పుడు కొంచెం నల్ల బడ్డా, కొంచెం ఒళ్ళు చేసింది.

రుక్మిణమ్మకు, సుశీల ఒక్కతే సంతానం. కాబట్టి ఆమెను బాగా గమనించ సాగింది. కుంకుమ పువ్వు వేసినపాలు, ప్రతిరోజూ ఒక ఆకుకూర, పదిగంటల కల్లా ఆరెంజ్ జ్యూస్, మధ్యాహ్నం మూడుగంటలకు టొమోటో జ్యూస్.

ఏంచేసినా ఆమెలో మార్పు శారీరకంగ కనిపిస్తుందేగాని, ముఖంలో ఏమాత్రమూ కన్పట్టంలేదు.

ఒకవేళ ప్రథమ ప్రసవంగదా అని భయపడుతుందా ?

"సుశీ, ఎందుకు తల్లీ! అదోలా వున్నావు? ... సరిగ్గా భోజనం చేయడం లేదు. సరిగ్గా నిద్రపోవడం లేదు. ఎందుకు ?"

"నేను బాగానే ఉన్నానే"

"లేదు. నీముఖంలో వాడిపోయిన మనస్సు ప్రతిబింబిస్తూనేఉంది. నీ మనస్సులో ఏముందో చెప్పు. ఈ పరిస్థితులలో చింత అసలు వుండనేకూడదు. సంతోషంగా వుండాలి."

"అదేమిలేదమ్మా" అని లేనినవ్వు తెచ్చుకొని లేచి లోపలికి వెళ్ళిపోయింది సుశీల.

"సుశీల అత్తగారు మంచిదికాదు. పట్టుదలగల మనిషి. కట్నం వొద్దే వొద్దు అని చెప్తూనే 'అది తీసుకొనిరా, ఇది తీసుకొనిరా' అనిచెప్పిన మనిషి. ఇప్పుడు మళ్ళీ ఏమైన నిబంధన పెట్టివుంటుందా ?"

అమ్మ మనసు కష్టపడుతుందని ఆ విషయం చెప్పకుండా, సుశీల నన్ను మభ్య పెట్టడంలేదు గదా?

పలురకాల సందేహాలతో రుక్మిణమ్మ మనస్సు నిండిపోయింది.

"ఏ విధంగానైన, సుశీలకు ధైర్యం తెప్పించాలి. ఆమె మనోవేదన పోగొట్టాలి' అనుకుంది రుక్మిణమ్మ.

"సుశీ, బిడ్డకు రెండు కాసుల చైను, రెండు కాసుల గాజులు, ఉంగరం పెట్టాలను కుంటున్నాను. ఇకఏమైన పెట్టాల్సి ఉంటేచెప్పు. అమ్మ కష్టపడుతుందేమో అని మొహమాట పడవద్దు, ఇప్పుడు తోట అమ్మిన డబ్బు కావలసినంత వుంది. కాబట్టి సందేహించకుండా చెప్పు" అని సూటిగా కూతురు కళ్ళలోకి చూసింది రుక్మిణమ్మ.

"వాటికి ఇప్పుడేం తొందరమ్మా ? నాక్కావలసినప్పుడు చెప్తాలే" అని నసు




క్కుంటూ చెప్పింది.

ప్రసవం వచ్చేవేళ దగ్గరపడేకొలదీ కక్కలేక మింగలేక వేదనతో సుశీల మనస్సు కొట్టుకుంటూవుంది.

సంకోచిస్తూనే చిట్టచివరకు, తల్లితో ఆమె చెప్పింది. "అమ్మా! నాకు పుట్టబోయేది మగబిడ్డయితేనే, నేను అత్తగారింటి గడప తొక్కేది. ఆడబిడ్డయితే నేనిక్కడ వుండాల్సిందే."

"ఎవరు చెప్పారు ?"

"ఇంకెవరు ? నా అత్తగారే !"

"ఆదేం పోయేకాలం ఆమెకు ? ఆమె అసలు ఆడదేనా ? లేకదయ్యమా ? ఇదెక్కడి నిబంధన ? కనివిని ఎరుగలేదే ?"

రుక్మిణమ్మ క్షోభించింది.

"మీ ఆయన ఏమి అభ్యంతరం చెప్పలేదా ?" నిదానంగా అడిగింది సుశీలను.

"ఆయనేవుంటే మంగలివాడెందుకు అన్నట్టు ఆయన సరిగ్గావుంటే ఇటువంటి రాద్ధాంతం ఎందుకు జరుగుతుంది ? ఆయన వొట్టి తల్లిచాటుబిడ్డ."

"సరే. ఎలాఅయితే అలాగే కాని. దేవునిమీద భారంవేద్దాం. నీవేమి దిగులు పెట్టుకోకు. నీకు మగబిడ్డే పుడ్తాడు" అని ధైర్యం చెప్పింది రుక్మిణమ్మ.

కూతురికి ధైర్యం చెప్పిందే కాని, లోలోపల భయంగానే వుంది. సుశీల అత్తగారి విషయం తెలిసిందే. ఆమెది మంకు

ష్టు. తను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళనే రకం.

నొప్పులు రాగానే సుశీలను ఆస్పత్రిలో చేర్చి, దేవుళ్ళందరిని ప్రార్థిస్తూ ఉండి పోయింది రుక్మిణమ్మ.

"ఒక గంటసేపు క్షణం యుగంలా గడిచిపోయింది. బిడ్డఏడ్పు 'కెవ్వు' మని వినిపించగానే రుక్మిణమ్మ, లోపలకి పరు గెత్తింది.

భయం వల్లనో గగుర్పాటు వల్లనో సుశీలమైకంలో వుంది.

రుక్మిణమ్మ పసిబిడ్డను చూసింది బ్రహ్మరపాదరసంలాగ పని చేసింది, డబ్బు చేతులు మారింది.

కళ్ళు తెరిచిన సుశీల మొట్టమొదటి సారి ప్రక్కన చూసింది. అది గమ నించినరుక్మిణమ్మ కూతురుని సమీపించి-

"చూసావా సుశీ! మగబిడ్డ. దేవుడు నా నెత్తిన పాలు పోసాడు." అని తడ బడుతూనే చెప్పింది.

"దేవుడు కాపాడకపోయినా, నీవు నన్ను కాపాడుతావని నాకు బాగా తెలు సమ్మా"

"ఏం ... చె ... ప్పు...తున్నావు సు....శీ"

"అవునమ్మా! .... నీవు నిజంచెప్పు వీడు నాబిడ్డేనా?

"వీడు నీబిడ్డే. ఎందుకు నీకు ఈ అనుమానం వచ్చింది?"

"అమ్మా! అనుమానంకాదు. నిజంగా వీడు నా బిడ్డ కాదు. నా ఆడబిడ్డను నీవు ఎవరికి ఇచ్చావు? ఆ బిడ్డను తీసుకొనిరా" కళ్ళలో నీళ్ళు బొటబొటా రాలుస్తూ అడి గింది సుశీల.

"అదా ...." బొంగురు గొంతుతో రుక్మిణమ్మ జవాబు పొడిగించే లోపల సుశీల అందుకుంది.

"అమ్మా! నీ కూతురు బాగా ఉండా లనే నీ ఆశ న్యాయసమ్మతమైనదే. ఎందు కంటే నీవు తల్లివి. అదేరకంగా నా కూతురు బాగా ఉండాలని, నేను తల్లిగా ఆశపడడంలో తప్పులేదుగదా! ఆయన వదిలేస్తారేమో అనే భయంతో నీవు నా బిడ్డను మార్చావు. కాని నేను కొనవూపి రితో ఉండేవరకు, నాబిడ్డ నా చేతుల్లోనే పెరగాలని నా కోరిక. నాబిడ్డ అనాథగా పెరగడం నేను సహించలేను. నాకు ఆడ బిడ్డే పుడుతుందని డాక్టరు పరీక్షచేసి ఎప్పుడో చెప్పారు. కాబట్టి ఆ గర్భాన్ని తీసేయమని మా ఆయన బలవంతం పెట్టారు. కాని నేను ససేమిరా ఒప్పుకో లేదు. నిన్నటివరకు దాన్నిగురించే ఆలో చిస్తూ మనోవేదన అనుభవించినమాట వాస్తవమే. కాని ఈరోజు తల్లిని అయి నాను. అటుసూర్యుడు ఇటు పొడిచినా సరే, నేను నా బిడ్డకు దూరంగా ఉండ లేను. ఇంకొకమాట. నేను నీకు బరువుగా వుండను. నేను నా స్వయంకృషితో నా కాళ్ళమీద నిలబడి నా బిడ్డను పెంచు కుంటాను .... అమ్మా! నా బిడ్డను నాకు తొందరగా చూపించు ..." అని దృఢ నిశ్చయంతో చెప్పింది సుశీల.

తొందర తొందరగా పరుగెత్తింది రుక్మిణమ్మ ... మార్చిన సుశీలబిడ్డను తల్లికి అప్పజెప్పడానికి!

*